# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 9 నవంబర్ 2025 | ■ 11 పేజీలు


# దేశంలోనే తొలిసారిగా
# ఉచిత ప్రమాద బీమా

## దేశానికే ఆదర్శంగా సింగరేణి



- ఒప్పంద కార్మికులకు రూ. 50 లక్షలు..,
- ఉద్యోగుల సహజ మరణానికి రూ. 20 లక్షలు
- ప్రధాన బ్యాంకులను కోరిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్

సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత ప్రమాద బీమా పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయి. సింగరేణిలో అమ లు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే కోలిండియాలో అమలైంది. మరోవైపు సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, తదితర ప్రాజెక్టులను త్వరలో చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది. సింగరేణి సంస్థలో ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు మేలు జరు గుతుంది. సింగరేణిలో గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించారు. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణిం చిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించారు. ఇది కార్మిక కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందని చెప్పవచ్చు.



2లో

## ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉట్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కుమ్రంభీం కాంప్లెక్స్‌లోని వికాసం దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.



### తపాలాపూర్ బీట్‌లో
## టేకు చెట్ల నరికివేత

సుమారు 100 టేకు చెట్లను గిరిజనులు నరికివేశారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తపాలాపూర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగింది. అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజనులను గత కొంతకాలంగా మైదాన ప్రాంతానికి తరలిస్తామని అధికారులు చెపుతూ వచ్చారు. అధికారులు పట్టించుకోకపోవడంతో అసహనానికి గురైన గిరిజనులు ఏకమై శుక్రవారం రాత్రి గ్రామ సమీపానికి చేరుకొని టేకు చెట్లను నరికివేశారు.

## విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి

విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి అని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తాంసి పోలీస్ స్టేషన్‌ను అఖిల్ మహాజన్ శనివారం సందర్శించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతపై ఎస్పీ ప్రశంసించారు.







# చలి పంజా

- ఏజెన్సీలో పెరిగిన చలి.. ■ తగ్గుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు
- రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు ■ చలితో వణికిపోతున్న ఏజెన్సీవాసులు
- బేల మండలంలో అత్యల్పంగా 14.8డిగ్రీలు ■ క్రమంగా తగ్గుతున్న పగటి సమయం
- మరో మూడు రోజుల పాటు పెరగనున్న చలితీవ్రత ■ చలి మంటలతో ఉపశమనం
- చలితీవ్రతతో జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు



అడవుల జిల్లాను చలి వణికిస్తోంది.. మూడు రోజులుగా వాతావరణంలో చోటుచేసుకున్న అనూహ్య మార్పులతో తీవ్రత ఎక్కువైంది. మూడు, నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తున్నాయి.. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో శుక్రవారం రాష్ట్రంలోనే అత్యల్పంగా 14.8డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన అర్లి(టి) గ్రామంలోనూ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత ఇది. పెరిగిన చలితో పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇక జనం ఇల్లు వదిలి బయటకు రావాలంటేనే జంకుతున్నారు.. సాయంత్రం ఆరు గంటల వరకే గూళ్లకు చేరుతున్నారు. చలితో ఉదయం వేళ వ్యాపారాలు చేసుకునే వారు, ఉద్యోగులు పడరాని పాట్లు పడుతున్నారు. రాత్రి 9దాటిందంటే ప్రజలు బయటి రావ డానికి జంకుతున్నారు.. దీంతో పట్టణంలో ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి.. అర్ధ రాత్రి 12 నుంచి మంచు కురుస్తుండగా, జిల్లాను మంచు దుప్పటి కమ్మేస్తున్నది.. ఉదయం 7గంటల వరకు సూర్యోదయం కనిపించడం లేదు. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నవంబరులోనే ఇంత తీవ్రత ఉంటే, రానున్న రోజుల్లో చలి తీవ్రత ఇంకేలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.





## దేశంలోనే తొలిసారిగా
# ఉచిత ప్రమాద బీమా పథకం

- ఒప్పంద కార్మికులకు రూ.50 లక్షలు
- ఉద్యోగుల సహజ మరణానికి రూ. 20 లక్షలు
- ప్రధాన బ్యాంకులను కోరిన సింగరేణి సీఎండీ

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత ప్రమాద బీమా పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయి. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే కోలిండియాలో అమలైంది. మరోవైపు సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, తదితర ప్రాజెక్టులను త్వరలో చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది.

**రూ.30 కోట్ల బీమా అందజేత...**
సింగరేణి సంస్థలో ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు మేలు జరుగుతుంది. సింగరేణిలో గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించారు. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించారు. ఇది కార్మిక కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందని చెప్పవచ్చు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా, సింగరేణి ఉద్యోగి ఒక వేళ సహజ మరణం పొందితే కనీసం రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలని సింగరేణి యాజమాన్యం బ్యాంకర్లను విజ్ఞప్తి చేస్తుంది.

**ఏడు ప్రధాన బ్యాంకులతో...**
సింగరేణిలో మొదలు పెట్టిన ఈ ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ఏడు ప్రధాన బ్యాంకుల అనుసంధానంతో ప్రారంభించింది. ఉద్యోగులు, కార్మికుల కోసం అనుసంధానమైన బ్యాంకులలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ), కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ), హెచ్డీఎఫ్సీ బ్యాంకులు ఉన్నాయి. ఈ బ్యాంకులను సంస్థ రుణ సదుపాయం కోరనుంది. దీని వల్ల ఇరు సంస్థలకు వాణిజ్య పరమైన లబ్ధి చేకూరనుంది.

**బ్యాంకర్లతో సీఎండీ సమావేశం...**
సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం అందిస్తున్న ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనల కోసం సింగరేణి భవన్‌లో శనివారం సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ప్రధాన బ్యాంకుల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి చేపట్టబోయే ప్రాజెక్టులకు రుణ సదుపాయం అందించాలని, దీనితో సింగరేణి సంస్థకు, బ్యాంకుల మధ్య వాణిజ్య పరమైన లబ్ధి చేకూరనుందని, సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా, సింగరేణి ఉద్యోగి ఒక వేళ సహజ మరణం పొందితే రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ఇచ్చే విషయంపై సీఎండీ బ్యాంకర్లను విజ్ఞప్తి చేశారు.



## ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలి

**ఇంద్రవెల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించాలనే ప్రధాన డిమాండ్‌తో ఆదివాసులు పోరాడుతున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పుర్క బాపు రావు అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద ధర్మ యుద్ధ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23న ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో గ్రౌండ్ లో ఆదివాసీల ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే నినాదంతో 30 సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తున్నామన్నారు. ఉట్నూర్ లో జరిగే ధర్మ యుద్ధ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో గొండ్వాన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఆడ హనుమంతు, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్, మండల అధ్యక్షుడు పుర్క చిత్రు, గౌరవ అధ్యక్షుడు జుగ్నక్ భారత్, జిల్లా ఉపాధ్యక్షుడు భారత్, మురారి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ పాలన దేశానికే ఆదర్శం

## బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల హామీలు అమలు చేస్తూ, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ పాలన దేశానికే ఆదర్శమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మావలలో శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బాణాసంచా పేల్చి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో వారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, నాగరాజు, గోవర్ధన్ రెడ్డి, రహీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు అనధికార టేకు కలప వాడొద్దు



**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
కవ్వాల టైగర్ రిజర్వ్ ఇందన్పల్లి రేంజ్ పరిదిలోని లోతొర్రె గ్రామంలో శుక్రవారం రాత్రి ఇందన్ పల్లి, జన్నారం రేంజ్ సిబ్బంది కలిసి లోతొర్రె గ్రామంలో దాడులు నిర్వహించగా 24 టేకు దుంగలను పట్టుకోవడం జరిగింది. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని ఇందన్ పల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ దాడుల్లో జన్నార ఎఫ్ఆర్వో మమత, డిఆర్ఓ విజయ్, ఎఫ్ఎస్ఓలు హన్మంతరావు శివకుమార్ పురుషోత్తం, భోజ నాయక్, ఎఫ్బీఓలు పోచయ్య, తన్వీర్, మక్బూల్, అమృత్ రావు, లవన్, విజయ్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు, అనధికార టేకు కలపను వాడాకూడదని, రెడీ మెట్ ధర్వజలు, తలుపులు వాడుకోవాలన్నారు.



## గుంతలమయంగా రోడ్డు

**ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు**
**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

**బెజ్జూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
రహదారులు బాగుంటేనే ప్రయాణం సాఫీగా సాగుతుంది. గ్రామాల్లో రోడ్డు, రవాణా సౌకర్యం మెరుగు పర్చడానికి ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుచేస్తోంది. కానీ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట, బెజ్జూర్ మండలాల ప్రధాన రహదారి దుస్థితి ఇలా ఉంది. గత రెండు సంవత్సరాలుగా ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన మొంథా తుపాను వల్ల రోడ్డు పూర్తిగా పాడైపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగజ్నగర్ నుంచి పెంచికలపేట మీదుగా బెజ్జూర్ మండలానికి చేరుకునే ఆర్టీసీ బస్సులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రోడ్డు అధ్వానంగా మారిపోవడంతో ఆర్టీసీ బస్సుల పట్టేలిరిగిపోతున్నాయని డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల అధిక సమయం వెచ్చించే ప్రయాణం చేయాల్సి వస్తుందని డ్రైవర్లు వాపోతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తే నడుము విరిగిపోయే ప్రమాదం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ రోడ్డు ప్రయాణం నరకప్రాయంగా మారింది. పెంచికలపేట బెజ్జూరు ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ఒకవైపు ఆర్టీసీ అధికారులు మరోవైపు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతం నుంచి వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పెంచికలపేట బెజ్జూరు ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.



# జాతీయ రహదారిపై పత్తి రైతుల ఆందోళన

## ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం



**నేరడిగొండ, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
పత్తి కొనుగోలులో సీసీఐ అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా ఆదిలాబాద్ జిల్లా నేరేడుగొండ మండల కేంద్రంలో రైతులు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్- నాగపూర్ జాతీయ రహదారి 44 బైటాయించిన నిరసన తెలిపారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ.8,110 తో పత్తిని కొనుగోలు చేయాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తేమ ఎక్కువగా ఉందంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 శాతం తేమ ఉంటేనే మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. జిల్లాలో వర్షాలతో పాటు మంచు పడుతున్నందున పంటలో తేమ ఎక్కువగా ఉంటుందని, తేమ విషయంలో సడలింపు ఇవ్వాలని సీసీఐ అధికారులను కోరిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తంచేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట కొనుగోలును చేస్తున్న సీసీఐ మొదట ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేసి ప్రస్తుతం ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేస్తుందని ఆరోపించారు. మిగతా పంటను రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నట్లు రైతులు తెలిపారు. తేమతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలును జరపాలని, ఎకరాకు ఏడు క్వింటాలు బదులు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.



## మరో పదేళ్లు రేవంత్ రెడ్డే సీఎం

### మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి

**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రజారంజకంగా ప్రజాపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మరో 10 ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆడే వసంత్ రావు,చంటి ఉమేష్ మహేందర్ పోతన్న శంకర్ దాస్ అచ్యుతానంద అనిల్ అప్ప, గడ్డల నారాయణ, సుద్దుల స్వామి, మందుల రమేష్, కౌసర్, రవినాయుడు, వోటర్ కార్ రాజశేఖర్, కురుమే గంగారాం, అత్రం సుశీల, రూపేష్ జాదవ్, అన్నమయ్య, కనక యాద వరావు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కుభీర్‌లో సీఎం జన్మదిన వేడుకలు



**కుభీర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుభీర్‌లో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విదంగా ప్రజ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతు రుణమాఫీ, ఉచ్చిత కరెంట్, మహిళలకు బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులను ప్రారంభించి పేద మధ్య తరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయలు కల్పించి ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంక బాబు యువ నాయకుడు పురం శెట్టి రవికుమార్ జబ్బార్,సంధిఫ్ మల్లేష్,నరేందర్,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**బజార్‌హత్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి 56 వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఇలాంటి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించగలరన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జల్కే పాండురంగ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, గవ్వల దేవేందర్, విఠల్, మెస్రం జంగు బాపు, గణేష్, రమేష్, శివుడు పాల్గొన్నారు.



# బిర్సా ముండా జయంతి, బహిరంగ సభను విజయవంతం చేయండి

### రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమం మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలోని సమతా మైదానంలో ఈ నెల 16న ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావు అన్నారు. ఆదివాసులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎనలేని ఎన్నో పోరాటాలు జరుగుతున్న పాలక వర్గాలు పట్టించుకునే పాపాన పోలేదన్నారు. వలస వచ్చిన వారికి అభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వాలు పుట్టుకతో ఇక్కడే ఉంటున్న ఆదివాసులకు మాత్రం ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్న చందంగా వ్యవహరిస్తున్నారన్నారు. కనుకనే బిర్సా ముండా జయంతి సందర్భంగా జాతీయ స్థాయిలో ఆదివాసీ హక్కులపై చర్చలు జరిపి న్యాయ పోరాటానికి ముందుకు వెళ్ళే విధంగా గత కార్యక్రమాన్ని సమీక్షించుకుని, భవిష్యతు పోరాటాలకు ముందడుగు వేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిర్సా క్రాంతి దళ్ అధ్యక్షులు కినక సురేష్, నాయకులు సెడ్మాకి ఆనందరావు, కురిసెంగ తానాజీ, పెందోర్ మోహన్, మెస్రం ఫరీద్, నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యాయామ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి కృషి



**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం గుర్తిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పాపన్న అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా భూమన్న కోశాధికారిగా మచ్చేందర్ తో పాటు జిల్లా కమిటీని ప్రకటించారు. అనంతరం కొత్త కమిటీని సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ నిర్మల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల, సంఘ ఉన్నతిని వారు కాంక్షించారు. ఈ కోరికకు అనుగుణంగా భవిష్యత్తులో సమస్య పరిష్కారం కొరకే నిరంతరము పనిచేస్తూ నిర్మల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు.

## కాగజ్‌నగర్ సిర్పూర్ పేపర్ మిల్లులో మరో ప్రమాదం

**కాగజ్‌నగర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

కార్మికుల భద్రత గాలిలో దీపంలా మారుతోంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా, యాజమాన్యం సరైన రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా శనివారం ఉదయం 12 గంటల ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో పర్మినెంట్ కార్మికుడు చిలుక శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. రికవరీ బైలర్‌లోని ఈవా ప్రేటర్‌లో బ్లాక్ లిక్కర్ పడి ఉండడంతో, దానిని శుభ్ర పరిచే క్రమంలో ప్రమాదవశాత్తు కార్మికుడు చిలుక శ్రీనివాస్ కింద పడ్డారు. వెంటనే గమనించిన తోటి కార్మికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎక్స్-రే తీయగా, ఆయన ఎడమ చేతి విభాగం విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం కార్మికుడిని వెంటనే అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌కు తరలించారు.





## రాష్ట్రస్థాయిలో కిష్టపూర్ విద్యార్థినుల ప్రతిభ

**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర కళోత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్ లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ రూరల్ డెవలప్మెంట్ హైదరాబాద్ వేదికగా నిర్వహించిన “ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్” రాష్ట్రస్థాయి పోటీల్లో జన్నారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టాపూర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి రెండో బహుమతి సాధించి ప్రతిభ చాటారు. విద్యార్థినులు ఎస్. అరవింద రాణి మరియు కే. వర్షితలు అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న అన్ని జిల్లాల విద్యార్థులను ఆకట్టుకున్నారు. వీరు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికేట్ మరియు రూ.3000 నగదు బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించిన ఎస్కార్ట్, గైడ్ టీచర్స్ బానావత్ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు దాముక కమలాకర్ ఈ కార్యక్రమంలో విజేతలను జిల్లా విద్యాధికారి యాదయ్య, సెక్టోరల్ ఆఫీసర్లు సత్యనారాయణ మూర్తి, చౌదరి, లక్ష్మి, భరత్, మండల విద్యాధికారి విజకుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి మంగ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జన్నారంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

సీఎం రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలను జన్నారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండలంలోని ప్రభుత్వాసుపత్రి, ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీఖాన్ మేకల మాణిక్యం, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ పసియుల్లా, మాజీ ఎంపీపీ మత్స్య శంకరయ్య ఇసాక్, దాముఖ కరుణాకర్, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య దుమల రమేష్, సుధాకర్ నాయక్, గోపి సత్యనారాయణ, హజారుద్దీన్, ప్రవీణ్ గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేయండి



**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ, బోథ్, సోనాల, బజార్‌హత్నూర్, గుడిహత్నూర్ మండలాల్లో ఇసుక లేనందున ఇచ్చోడ మండలంలోని బాబ్జిపేట గ్రామంలో కడెం వాగు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను తరలించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాను బోథ్ కాంగ్రెస్ నాయకులు చంటి, ఉమేష్, అచ్చుతానంద రెడ్డి కోరారు. స్పందించిన కలెక్టర్ ఆర్డీవో, అటవీ అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు ఇసుకను తరలించుకునేందుకు ఆదేశించారని వారు పేర్కొన్నారు. ఇచ్చోడ మండల ఇంచార్జీ తహసీల్దార్, సర్వేయర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం బాబ్జిపేట ప్రాంతంలోని ఇసుక రీచ్‌లను పరిశీలించి, అటవీ, జిల్లా కలెక్టర్‌లకు వాస్తవ పరిస్థితులను తెలియజేశారు. రెండు మూడు రోజుల్లో లబ్ధిదారులకు ఎంపిడివో, తహసీల్దార్‌ల అనుమతితో ఇసుక సరఫరా చేయడం జరగుతుందన్నారు.

# తపాలాపూర్ బీట్‌లో టేకు చెట్ల నరికివేత

**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని, తాళ్లపేట రేంజ్ తపాలాపూర్ సెక్షన్ బీట్ అడవుల్లో, శుక్ర వారం రాత్రి సుమారు 100కుపైగా విలువైన టేకు, ఇతర చెట్లు నరికివేతకు గురి అయ్యాయి. విషయం తెలుసుకున్న తలపేట రేంజ్ అధికారి సుష్మారావు ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లేసరికే, టేకు చెట్లు నరికిన వారు పారిపోయారు. అటవీ అధికారులు విలువైన చెట్లను నరికిన వారి ఆరా తీయగా, మండలంలోని మల్యాల గ్రామా నికి చెందిన వారుగా గుర్తించారు. విషయం తెలుసు కొని అట విశాఖ అధికారులు మల్యాల గ్రామానికి వెళ్లి, చెట్లు నరికిన వారి వివరాలు సేకరిస్తున్నారు. మల్యాల గ్రామాన్ని అటవీ శాఖ అధికారులు రిలోకేటెడ్ చేయడానికి మంచిర్యాల జిల్లా హాజీపూర్ దగ్గర వారికి స్థలం కేటాయించారు. కానీ మల్యాల గ్రామస్తులు అక్కడికి వెళ్ళమని, ఈ అడవిని నరికి వేసినట్లు సమాచారం.. ఈ స్థలం వారికి కేటాయించాలని గ్రామస్తులు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

**చెట్లను నరికితే చట్టపైనమైన చర్యలు : ఎఫ్‌డీఓ రామ్మోహన్**
తపాలాపూర్ అడవుల్లో చెట్లు నరికి వేతకు గురైనది వాస్తవ మేనని కానీ ఎన్ని చెట్లు నరికారో అన్నది లెక్క వేస్తున్నామ న్నారు. చెట్లు నరికిన మల్యాల గ్రామస్తులను పట్టుకొని, కేసు లు నమోదు చేస్తామన్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యల ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి కానీ ఇలా విలువైన టేకు చెట్లను అడవులను నరికితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. అడవులను సంరక్షించుకో వాలి కాని ఇలా చెట్లను నరికివేస్తే అది జీవ వైవిధ్యానికే ఆటంకంగా ఏర్పడుతుందని ఎఫ్‌డీఓ రామ్మోహన్ అన్నారు. అడవులు ఉంటేనే వాతావరణం సమతుల్యతగా ఉండి సకా లంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండుతాయి అని, కానీ ఇష్టం వచ్చినట్లు అడవులను నరికితే వాతావరణం



సమతుల్యత దెబ్బతింటుందన్నారు. అడవులను కాపాడుకునే బాధ్యత అందరిది అన్నారు.. గతంలో పాల గౌరి ప్రాంతంలో చెట్లను నరికిన దాదాపు 40 మంది పై కేసులు నమోదు చేసి, జైలుకు పంపామన్నారు. ఇప్పటికీ 25 రోజులు గడుస్తున్న వారు జైల్లోనే మగ్గుతున్నారన్నారు. చెట్లను నరికితే ఎంతటి వారినైనా జైలుకు పంపుతామని హెచ్చరిస్తున్నామన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ.. ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి చేస్తున్నారని అన్నారు.

## 16న కౌటాల కంకలమ్మ జాతర



**కౌటాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలంలోని కంకలమ్మ జాతరను ఈనెల 16న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు రాపాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శని వారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావుకు కంకలమ్మ జాతర ఆహ్వాన పత్రికను అంద జేశారు. కంకలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కొలం ఆశ్రమ పాఠశాలలో డాక్టర్ సర్ఫరాజ్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పా టు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, హెల్త్ సూపర్వై జర్ సుభాష్, ప్రేమ్ సింగ్, సిబ్బంది ఉన్నారు.

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ 8 గేట్లు ఎత్తివేత

**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరాంసాగర్ జలశయానికి వరద పోటెత్తుతోంది. దీంతో అధికారులు శనివారం 8 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలోకి ప్రస్తుతం 34,454 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. దీంతో అంతే మొత్తంలో దిగువకు వరదకు వదులుతున్నారు.



## రెండు రోజులపాటు బోథ్ మార్కెట్ బంద్



**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
బోథ్ మార్కెట్ యార్డులో సోయ, మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో అధిక మొత్తములో పంట నిలువలు చేరడంతో రెండు రోజులపాటుకొనుగోలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తెలిపారు. తిరిగి 11వ తేదీ నుంచి యథావిధిగా కొనుగోళ్లు జరుపబడునని తెలిపారు. రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి





**తాండూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
నేటి పోటీ ప్రపంచంలో విద్యకున్న ప్రాముఖ్యతను వయోజనులకు వివరించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా వయోజన విద్యా శాఖ అధికారి పురుషోత్తం నాయక్ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల ఉల్లాస్ పై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో సెర్ప్ సీనియర్ సీఆర్పీలు మండల పరిధిలోని గ్రామ సంఘాల ఆఫీస్ బేరర్స్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పురుషోత్తం నాయక్ హాజరై మాట్లాడుతూ శిక్షణలో అందరికీ విద్యా ప్రాధాన్యం, వయోజన విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, నిరక్షరాస్యతతో కలిగే సమస్యలు, మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలపై శిక్షణ, వయోజన విద్యా ప్రాముఖ్యతను వివరించారు. తాండూరు మండలంలో 1823 నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు 176 మంది వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ అప్ లో నమోదు చేయడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం. విజయవంతం చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు.

## జూబ్లీహిల్స్‌లో నార్నూర్ బీఆర్ఎస్ నేతల ప్రచారం



**నార్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆ ర్ఎస్ అభ్యర్థి గోపినాథ్ సతీమణి సునీతను గెలిపిం చాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, నార్నూర్ సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఉర్వేత రూప్ దేవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు ఉద్ధవ్ కాంబ్లే, మాజీ ఉపసర్పంచ్ విష్ణుఫడ్ శనివారం జూబ్లీహిల్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ హయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, నేడు కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించారు.



## సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

**కాగజ్‌నగర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిర్పూర్ ఎమ్మె ల్యే హరీష్ బాబు కోరారు. శనివారం మంత్రి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా వారికి పలు పెండింగ్ ప్రాజెక్టుల గురించి వివరించా రు. స్పందించిన మంత్రి త్వరలో పెండింగ్ ప్రాజెక్టుల అంశంపై సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## మహిళా సాధికారత లక్ష్యంగా కృషిచేయాలి

**దండేపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
మహిళలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఆర్థికంగా సాధికారత సాధించేలా స్వయం సహాయక సంఘాలు కృషి కృషి చేయాలని ఐకెపి రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌లు ఎం. నాగలక్ష్మి, ఆర్. లక్ష్మి, పేర్కొన్నారు.. శనివారం దండేపల్లి మణికంఠ గ్రామైక్య సంఘం సమావేశం నిర్వహించారు. భారతదేశ పటం వేసి ఆరోగ్యాన్నీ పెంచే కూరగాయలు, పప్పు దినుసులు, బియ్యం, పాలు తదితర పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఆరోగ్యంతోనే సంఘాలు మరింత బలోపేతం అవుతాయని వివరించారు. కార్యక్రమంలో ఐ.కె.పీ.ఏపీఎం లక్ష్మి ,జిల్లా సమాఖ్య అధ్యక్షులు అల్లంల అనిత, సీసీ తిరుపతి గౌడ్, గ్రామైక్య సంఘం వివోఏ అనంతలక్ష్మి, కార్యదర్శి లావణ్య, కోశాధికారి అంజలి పాల్గొన్నారు.



# ప్రకృతి ఒడిలో కొలువు తీరిన కనకదుర్గమ్మ

- కనకపూర్‌లో కొలువైన అమ్మవారు
- నిత్య పూజలందుకుంటూ.. కోరికలు తీర్చే దుర్గమ్మ
- భక్తి, విశ్వసానికి ప్రతీక అమ్మవారు



**లోకేశ్వరం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో విజయ వాడలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకదుర్గా దేవి ఆలయం లాగా నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామం లో కొన్ని సంవత్సరాల కిందట. పంటలు బాగా పండక అయోమయ స్థితిలో ఉండగా లోకేశ్వర్ మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున వెలసిన బ్రహ్మేశ్వర అతి పురాతన అతి మహిమగల శివాలయం ఒకప్పుడు ఎవరికీ తెలియదు. అతి చిన్న వయసులో చుట్టూ ముళ్ళ పొదలు దాంట్లోకి వెళ్లాలంటే భయపడే స్థితిలో ఉండే ఆ ఆలయానికి శివునికి సేవ చేయాలనే ఉద్దేశంతో గతంలో కరెంటు రాకపోకలు లేకపోయినా అక్కడే ఉంటూ చిన్న వయసులో శివుని సేవ చేసి దిన దినాన ఆలయానికి భక్తులు వచ్చి దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో అనాథలకు అన్నదానాలు. ఎన్నో సేవా కార్యక్రమాలు మహా యజ్ఞాలు చేస్తూ బ్రహ్మేశ్వర శివాలయానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు శ్రీశ్రీశ్రీ సత్యానంద సరస్వతి స్వామిని కనకాపూర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు వెళ్లి మా గ్రామంలో పంటలు పండడం లేదు. మరికొందరు అనారోగ్యాన బారిన పడుతున్నారు. బతుకుదెరువు కోసం వివిధ గ్రామాలకు జీతాల కోసం వెళ్తున్నారు ఎలా చేయాలి స్వామి అని అడగగా మీ గ్రామం పేరు కనకాపూర్ కావున శ్రీ కనక దుర్గాదేవి ఆలయాన్ని నిర్మిస్తే అంతా మంచి జరుగుతుందని చెప్పగానే గ్రామ పెద్దలు గ్రామస్తులు కలిసి చర్చించుకుని మన గ్రామంలో ఎలాగైనా శ్రీ కనకదుర్గ దేవి ఆలయాన్ని నిర్మించాలని. స్వామివారిని గ్రామానికి ఆహ్వానించి స్థలాన్ని పరిశీలించి భూమి పూజ నిర్వహించారు. శ్రీ కనక దుర్గాదేవి ఆలయం పూర్తి కాగానే తేదీ 01-11-2007 గురువారం రోజున ఉదయం 11:05 నిమిషాలకు ధనుర్ లగ్నంలో అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుపబడింది 11 రోజులు గ్రామస్తులంతా నియమనిష్ఠలతో మాంసాహారం మద్యం మాని పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులంతా కలిసి పాల్గొన్నారు. మహాయజ్ఞం ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించిన సంవత్సరం నుండి కోరిన వారి కోరికలు తీరుస్తూ ప్రతి సంవత్సరం అమ్మవారికి మొక్కుకొని పంటలు పెట్టడం ప్రారంభించారు. పంటలు బాగా పండి గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో సుఖసం తోషాలతో ఉంటున్నారు కనకాపూర్ గ్రామంలో కొలువు దీరిన శ్రీ కనకదుర్గా దేవి ఆలయం కూడా భక్తుల విశ్వాసా నికి కేంద్రబిందువుగా నిలుస్తోంది. గ్రామస్థుల శ్రమతో, సహకారంతో నిర్మించబడిన ఈ ఆలయం ఇప్పుడు ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోతోంది. భక్తుల రాకపోకలు: ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, హైదరాబాద్‌తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీగా వస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు తీరుతాయని భక్తులు నమ్మకం కలిగి ఉన్నారు. ప్రతి పౌర్ణమి, దసరా, నవరాత్రి వేళల్లో ఆలయం భక్తులతో నిండిపోతుంది. శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి ప్రత్యేకత తెలిసిన గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రతి రోజు శుక్రవారం, పౌర్ణమి రోజున భక్తుల రద్దీ మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుండి భక్తుల రాక వివిధ ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్తున్నారు.







## చేప పిల్లల పంపిణీ

**దండేపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల మత్స్యశాఖా సహకార సంఘాలకు శనివారం దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో చేపపిల్లలను పంపిణీచేశారు. మూడు లక్షల నలబై రెండు వేల చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు. దండేపల్లి మాజీ సర్పంచ్ చంద్రకళ, నా యకులు లింగారావు, మత్స్య శాఖ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్, ఏఈఓ మౌనిక పంచాయతీ కార్యదర్శిలు. సత్యనారాయణ, గంగారం, సత్తయ్యలు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు
## భాగస్వామ్యం కావాలి

**గుడిహత్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కా వాలని పంచాయతీ కార్యదర్శి అంజలి అన్నారు. గుడి హత్నూర్ మండలంలోని గ్రామంలో కొలుహరి గ్రా మంలో గ్రామ సభ్యులతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, రామ్ కిషన్, గ్రామ నాయకులు తదితరులున్నారు.



## 'నా మౌన కవనాక్షరాలు' పుస్తకావిష్కరణ



**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కలం స్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షురాలు, ఉపాధ్యాయిని దేవి ప్రియ రచించిన 'నా మౌన కవనాక్షరాలు' అనే కవితా సంపుటిని ఆదర్శనగర్ శిశంమందిర్ ఉన్నత పాఠశాలలో స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయిని పుష్పలత అధ్యక్షతన ప్రముఖుల చేతి మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. తుమ్మల దేవరావు పుస్తక సమీ క్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామా నుజాచార్యులు, రాఘవా చార్యులు కలం స్నేహం రాష్ట్ర సం యుక్త కార్యదర్శులు కడారి దశరథ్, కొండూరు పోతన్న కవు లు, లాయర్ నివేదిత నేరెళ్ళ హనుమంతు రాజారావు రవి కాంత్, పోలీసు భీమేశ్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడు తూ... కవితా సంపుటిలోని కవితల గురించి చదివి ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవయిత్రులు కిరణ్మయి శివరాణి, భైంసా కవులు కళాకారులు సాహిత్యాభిమానులు, భాషాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై
## అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో స్వచ్ఛత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపునకు నవంబర్ 13, 14 తేదీల్లో విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 13న మండలాల పరిధిలో ఎంపిక చేసిన పంచాయతీల్లో "మన ఊరు-మన నీరు" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, గ్రామస్తులతో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేసి, నీటి సంరక్షణపై ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లో స్పీచ్‌లు, డిబేట్‌ల ద్వారా నీటి ప్రాముఖ్యత, పొదుపు చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వర్షపు నీటి నిల్వలు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ 14న అన్ని పాఠశాల కాంప్లెక్సుల్లో "ఆరోగ్య జాతర" నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులతో స్కిట్స్, పాటలు, నృత్యాలు నిర్వహించి ఆరోగ్యంపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ (పోషక తోటలు)ను ఈజీఎస్ కింద ప్రారంభించాలని ఆదేశించారు. స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో భాగంగా ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పాడైన వస్తువులను ఉపయోగించదగినవి, మరమ్మతు చేయదగినవి, వాడలేనివిగా మూడు రకాలుగా వర్గీకరించాలని కలెక్టర్ సూచించారు. వినియోగం లేని సామగ్రి, స్క్రాప్‌ను గ్రామపంచాయతీకి అప్పగించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామాలు పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల అమలులో డీఆర్డీఏ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**లక్షెట్టిపేట, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక విశ్రాంత భవన్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడు, ప్రజాసేవ కుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు కలిగిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత ముందుకుసాగుతుందని నాయకు లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు రాందేని చిన్న వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలిమేల సత్తన్న పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో రూ.10 లక్షల మున్సిపల్ నిధులతో శౌచాలయం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పు రుష అభ్యర్థులకు వేర్వేరుగా నిర్మాణాలు చేపడుతున్నా మని తెలిపారు. అన్ని గ్రంథాలయాల్లో అభ్యర్థులకు పో టీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు సమకూరుస్తామ ని చెప్పారు. గ్రంథ పాలకుడు గౌరు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అశోక్, మండల అధ్యక్షుడు పాండురంగ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - తాంసి పోలీస్ స్టేషన్ పరిశీలన

**తాంసి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి అని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తాంసి పోలీస్ స్టేషన్‌ను అఖిల్ మహాజన్ శనివారం సందర్శించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతపై ఎస్పీ ప్రశంసించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి, పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. సమాజంలో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని, అమాయకులను, బాధితులను మోసం చేసే మోసగాళ్ల పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. పోలీసు గౌరవానికి భంగం కలిగించే వారిని, విధులకు ఆటంకపరచిన వారిని ఉపేక్షించవద్దన్నారు. మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి విపిఓని కేటాయించి వీలైనంత సార్లు సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సాయంత్రం సమయాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలన్నారు. మండలంలో ఎలాంటి గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు సేవించడం, రవాణా, పండించడం, వ్యాపారం లాంటివి జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే నేరస్తులపై కేసులు నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో నేరాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సైబర్ క్రైమ్, మహిళల పట్ల జరుగు నేరాలు, బాలికల పట్ల జరుగు నేరాలపై, బాల్య వివాహాలు జరగకుండా చైతన్య పరచాలని సూచించారు. యువతకు భవిష్యత్తుపై వారి బాధ్యతలను తెలిసే విధంగా చైతన్య పరచాలన్నారు. గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తూ, గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత పై తెలియజేయాలన్నారు. ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహించాలన్నారు. లాఠీ పరేడ్ నిర్వహించి, అత్యవసర పరిస్థితులలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను పరిశీలించారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి రూరల్ సీఐ కె ఫణిందర్ తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

**ఆసిఫాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బీడీ కళాశాల సమీపంలోని ఆర్ఎస్ జిన్నింగ్ మిల్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శనివారం మధ్యాహ్నం జిన్నింగ్ మిల్లులో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగి నిల్వ ఉన్న పత్తి కుప్పకు నిప్పు అంటుకుంది. స్థానికులు గమనించి మంటను అదుపు చేసేందుకు శ్రమిస్తున్నారు. కానీ అప్పటికే జిన్నింగ్ మిల్ లో సీసీఐ ద్వారా కొనుగోలు చేసి నిల్వ ఉన్న సుమారు 50 క్వింటాళ్ల పైగా పత్తి కాలిపోగా భారీ ఆస్తీనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇక సీసీఐ కొనుగోలు చేపట్టిన రెండు రోజులకే అగ్ని ప్రమాదం జరగడంపై జిన్నింగ్ మిల్ భద్రత నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## అగ్ని ప్రమాదంలో రూ. 4 లక్షల ఆస్తి నష్టం

**ముథోల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

తానూర్ మండలం నందిగాం గ్రామంలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఆనంద్ అద్దెకు ఉంటున్న రేకుల షెడ్డులో మంటలు చెలరేగి, అందులో ఉన్న రూ. 2.30 లక్షల నగదు, రెండు తులాల బంగారం, ఇంటి సామగ్రి, ఆహార ధాన్యాలు కాలి బూడిదయ్యాయి. పక్కనే ఉన్న మరో షెడ్డులో ఉన్న సోయా, వేరుశెనగ బస్తాలు, విత్తనాలు, ఎరువులు కూడా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో మొత్తం రూ. 4 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది.

# నాలుగు మొరం ట్రాక్టర్ల పట్టివేత



**బోథ్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నట్లు బోథ్ ఎస్సై శ్రీసాయి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోనాల సమీపంలో అక్రమంగా మొరం తరలిస్తుండడంతో నాలుగు ట్రాక్టర్లు పట్టుకొని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అక్రమంగా మొరం రవాణా చేసిన వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం రవాణా చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు

## కలెక్టరేట్ ఎదుట గిరిజన సంఘం నాయకులు ధర్నా



**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ఓ ఆదివాసీ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుని, అనంతరం కట్నం కోసం వేధించడంతో పాటు చివరకు చంపేందుకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఆందోళనకు దిగింది. శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బాధితురాలితో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు పూసం సచిన్ మాట్లాడుతూ... జైనథ్ మండలం బేల్లూరి గ్రామానికి చెందిన విజయ్ రెడ్డి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఆదివాసీ గోండు తెగకు చెందిన సోనీ అనే యువతిని 2023లో ప్రేమపెళ్లి చేసుకున్నాడని తెలిపారు. ఐతే ఇటీవల కట్నం కోసం భర్త విజయ్ రెడ్డి, అత్తమామ అశోక్ రెడ్డి, భూమక్క బాధితురాలు సోనీను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తాజాగా బాధితురాలికి బలవంతంగా పురుగుల మందు తాగించి, చంపడానికి యత్నించారని పేర్కొన్నారు. ఈ విషయమై జైనథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన, ఇంతవరకు ఎలాంటి చర్యలు కేసు పెట్టిన ఇంతవరకు అరెస్టు చేయలేదని ఆరోపించారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాడతామని వెల్లడించారు. నిరసన కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**చెన్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి వివేక్ అన్నారు. సీఎం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముథోల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుడ్డు ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుడ్డు ప్రసాద్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను సీఎం అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో బెదిరింపులకు భయపడొద్దు

**ఆసిఫాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్స్‌లో ఎవరైనా వేధింపులకు గురిచేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శనివారం ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో బెదిరింపులకు భయపడొద్దని అన్నారు. ధైర్యంగా పోలీ సులను ఆశ్రయించాలని, అలాగే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దని ఎస్పీ పేర్కొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

**రెబ్బెన, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం గోలేటి టౌన్ షిప్‌లోని జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంరతం జీఎం విజయభాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తిరుపతి, భయ్యు మొగిలి మాట్లాడుతూ కార్మికులకు మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ ఇవ్వాలని, మెడికట్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియమక పత్రాలు ఇవ్వానలి, సింగరేణి ఉద్యోగులకు సొంత ఇల్లు పథకం అమలు చేయాలని, డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒక సారి మళ్లీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. 160 మాస్టర్లు చేయాలనే సర్క్యూలర్‌ను యాజమాన్యం రద్దు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషశైనా రావు, రాజేష్, ఆనంద్, కిరణ్‌బాబు, ఓదేలు, అంజయ్య, ఆఫ్రిద్, సింహాద్రి, షకీల్, రారాజు, గోపాల్, రవికుమార్, రమేష్, రాజు, లక్ష్మినారాయణ, రమేష్, వెంకటేష్, అబ్దుల్ వాసీం, లవరాజు, అన్వేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తడివాగు తీరంలో కార్తీక దీపోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**తాంసి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
తాంసి మండలంలోని మత్తడివాగు తీరం కార్తిక దీపోత్సవంతో సందడిగా మారింది. వైభవంగా జరిగిన గంగా హారతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం, కార్తిక స్వామికి ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్న కలెక్టర్ అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య గంగా హారతిని సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తడి వాగు పరిసరాలు సహజసిద్ధసౌందర్యంతో కళకళలాడుతున్నాయని, గ్రామీణ పర్యాటకం అభివృద్ధికి ఇది అనువైన ప్రదేశమని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక వసతుల కల్పనపై సంబంధిత శాఖలతో సమావేశాలు నిర్వహించి చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన గంగా హారతిని స్థానికులు భారీగా హాజరై దర్శించుకున్నారు.





## బైంసాలో సీఎం జన్మదిన వేడుకలు

**లోకేశ్వరం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,నూతన రేషన్ కార్డులు మంజూరు మరియు ప్రతి గ్రామంలో 5 నుంచి 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది మరియు వాటికి సంబంధించిన డబ్బులు కూడా రిలీజ్ కావటం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్, వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు రమేష్,దత్తు రామ్ పటిల్,అరుణ్,బైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీక్షిత్,మాజీ సర్పంచ్‌లు దుప్పి గణేష్, మాక్బుల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్, చౌదరి, హైమద్ ఖాన్, ఆలా, రసూల్, కురుషి, సోమాజి, కిషన్, బాయి, ఇమ్రాన్, అవినాష్, అర్జున్, ప్రవీణ్, లాల, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.

# కేసు విచారణలో విఫలం.. సీఐ సస్పెన్షన్

**ధాన్యం కొనుగోళ్లలో రూ.1.39 కోట్ల అవినీతికి పాల్పడిన వారికి బెయిల్ - రైస్ మిల్లర్ సహా కీలక నిందితులకూ రావడంపై పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్**

**శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్‌పై వేటు - కేసు అవుతుందని తెలిసి 3 రోజుల ముందే 2 నెలల లాంగ్ లీవ్ పెట్టిన ఏవో - సెలవులు మంజూరుపై కూపీ లాగుతున్న పోలీసులు**

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
ధాన్యం కొనుగోళ్లలో రూ.1.39 కోట్ల అవినీతికి పాల్పడిన కేసు విచారణలో విఫలమయ్యారంటూ శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్‌ను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేయగా, స్థానికంగా చర్చనీయాంశమవుతున్నది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్సింగాపూర్ డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకులు, రామారావుపేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు యాజమానులు డీలర్ శ్రీనివాస్, ఆయన కుమారుడు సాయి తమకు తెలిసిన 8 మందిని రైతులుగా చూపించి, వారి నుంచి 322.6 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేశారు. ఈ మేరకు ధాన్యానికి మద్దతు ధరగా వచ్చే రూ.1.39 కోట్లను తమ బ్యాంక్ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. విజిలెన్స్ విచారణలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్ స్టీపెన్ రవీంద్ర ఆదేశాల మేరకు జిల్లా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు రైస్ మిల్లు యాజమానులు, డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకుడు, 8 మంది రైతులుగా ఉన్న వ్యక్తులు, వారికి సహకరించిన మండల వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ఇలా అందరినీ కలుపుకొని 13 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రైస్ మిల్లు యాజమాని కుమారుడు సాయిని కేసు నమోదైన రెండు రోజులకే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును విచారిస్తున్నామని, మిగిలిన 12 మందిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపామని చెప్పారు. కానీ నాటకీయ పరిణామాల మధ్య అరస్టై 24 గంటలు కూడా పూర్తికాకుండానే సాయి బెయిల్‌పై బయటికి వచ్చారు. అవినీతి జరిగిందని నిగ్గు తేల్చిన అధికారులు కేసులో ఏ-3గా ఉన్న సాయికి ఒక్కరోజులోనే బెయిల్ రావడం చర్చనీయాంశంగా మారింది. ముందు నమోదు చేసిన కేసులు నాన్ బెయిలెబుల్ అంటూ ప్రచారం జరిగినా.. అరస్టయిన మరుసటి రోజే నిందితుడు బయటికి రావడం ఏమిటన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అనంతరం మిగిలిన 12 మందిలో చెన్నూర్‌కు చెందిన ఓ వ్యక్తిని రెండు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కానీ అప్పటికే ఆయనకు సైతం బెయిల్ వచ్చింది. ఆయనతో ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న డీలర్ శ్రీనివాస్ సహా రైతులుగా చూపించిన 8 మందికి, అవినీతి జరిగిన డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకుడికి సైతం బెయిల్ మంజూరైంది. ఎవరినీ అదుపులోకి తీసుకొని విచారించకుండానే నిందితులకు బెయిల్ రావడంపై పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్ అయినట్లు సమాచారం. దీంతో కేసు నమోదు చేసి విచారిస్తున్న సీఐ కఠినమైన చర్యలు తీసుకోకుండా, నిందితులు బెయిల్‌కు వెళ్లినప్పుడు కోర్టులో ప్రాపర్ కౌంటర్ వేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరించిన కారణంగా ఆయనను సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది. కాగా, అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్ డీలర్ శ్రీనివాస్‌తో పాటు ఆయన కుమారుడు సాయి, బంధువులను కేసు నుంచి తప్పించేందుకు సీఐ సహకరించారని, అందుకే ఆయన్ని సస్పెండ్ చేశారన్న ప్రచారం జరుగుతున్నది.



# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని పలు మండలాల్లో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, అసద్, ఆసీఫ్, వసంత్‌రావు, కాలీం, జమీర్, దీపక్, శివప్రసాద్, గోపాల్, జలీమ్, ప్రవీణ్, మహేష్, జావీద్, అబ్బు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. తిర్యాణి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం వినోద్, అనీల్‌గౌడ్, సాగర్, వెంకటేశంగౌడ్, పున్నం కుమార్, రాజు, విజయ్, శంకర్, బాలేష్‌గౌడ్, బాబురావు, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, ప్రశాంత్, అనీల్, గణేష్, శంకర్, దాదాజీ, పెంటు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కెరమెరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చేశారు. కార్యక్రమంలో నా యకులు కుసుమరావ్, మునీర్ అహ్మద్, లక్ష్మణ్, జగన్నాథ్‌రావు, లింబారావు, జలపతి, సుందరసింగ్, తిరుపతి, ధర్ము, రాజు, భీంరావు, బాబు నాయక్, తిరుపతి, బాబురావు, శంకర్, ముకుంద్‌రావు, దిలీప్, ముజ్జు, రాజు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు. జైనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్, మాజీ వైస్ ఎంపిపి చీరెలే లక్ష్మి న్,పార్టీ సీనియర్ నాయకులు మెస్రం అంబాజి పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు సమర్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరిన్ని పదవులు చేపట్టాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనక గంగారం, ప్రకాష్, వసీమ్, దౌలత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో కార్మికులకు నష్టం

## తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య



**శ్రీరాంపూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల విధానాలతో కార్మికులకు నష్టం కలుగుతుందని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఆరోపించారు. శనివారం శ్రీరాంపూర్‌లో సింగరేణి ఉద్యోగుల సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి సమ్ము రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గట్టయ్య పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మిక వర్గంపై బ్రిటీష్ కాలం నాటి కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల గొంతు నొక్కుతున్న ఈ విధానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు, యాజమాన్యానికి అనుకూల వైఖరి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ కార్మికులకు నెలకు 16 మస్టర్లు, సంవత్సరానికి 150 మస్టర్లు, సర్ఫేస్ కార్మికులకు నెలకు 20 మస్టర్లు, సంవత్సరానికి 200 మాస్టర్లు కచ్చితంగా చేయాలని సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఈ సర్క్యులర్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, రాష్ట్రవరింగ్ ప్రెసిడెంట్ నీరేటి రాజన్న, రాష్ట్ర నాయకులు గోడిసెల శ్రీహరి, జైపాల్ సింగ్ దాసరి జనార్దన్ వెంకటేశ్, చందు, పోషన్న పాల్గొన్నారు.



# సంకట హర చతుర్థి పూజలు

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

నస్పూర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో సంకట హర చతుర్థిని పురస్కరించుకుని శనివారం స్వామి వారికి మహా భస్మాభిషేకం వైభవో పే తంగా నిర్వహించారు. సంకట హర చతుర్థి సందర్భంగా ఉదయం భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకుని 108 ప్రదక్షిణలు చేశారు. ప్రధానార్చ కులు వంశీ కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల కార్యక్రమాలు జరిగా యి. సాయంత్రం స్వామి వారికి విశేష మహా భస్మాభిషేకం కన్నుల పండు గగా నిర్వహించారు. పురవీధుల్లో స్వామి వారికి పల్లకీ సేవ జరిగింది. చు ట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరావు తెలిపారు. చంద్రోదయం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు.

## నిబంధనల మేరకు

# ధాన్యం తీసుకువారాలి

**కుభీర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



మండలంలోని రైతులు నాణ్యమైన పంటను, తేమ శాతాన్ని పరిక్షించుకుని, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం మార్కెట్‌కు తీసుకురావాలని పీఏసీఎస్ చైర్మన్ మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ గంగా చరణ్ సూచించారు. రైతులు సోయాను తమ ఇళ్ల వద్ద ఆరబెట్టి కొనుగోలు కేంద్రాల నిబంధన ప్రకారంగా పంటను తీసుకురావాలన్నారు. మార్క్ ఫెడ్ నిబంధనల ప్రకారం తేమ 12శాతం, వ్యర్థ పదార్థాలు 3శాతం, దెబ్బ తగిలిన గింజలు 15శాతం, రంగు మారినవి 3శాతం, పరిపక్వం కాని నాసి గింజలు 5శాతం ఇంతకు మించి ఉంటే కొనుగోలు చేయబడవన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా జారీచేసిన టోకెన్‌పై తేదీల వారిగా పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఈనెల 10న జిల్లా స్థాయి

# యోగాసన పోటీలు

**నిర్మల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**



స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినిస్టర్ అండర్-17, అండర్-14 యోగాసన పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఆయా పాఠశాలకు చెందిన విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రలతో ఈ పోటీలకు రావాలని జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన వారిని రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తప్పించుకుని తిరుగుతున్న నేరస్తుడి అరెస్ట్

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

కోర్ట్‌కు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తుడిని శనివారం అరెస్టు చేసినట్లు సీఐ దేవేందర్ రావు తెలిపారు. చెన్నూరుకు చెందిన శంకర్ 2006లో మహిళపై హత్యాయత్నం చేయగా కేసు నమోదైంది. 2014లో నేరం రుజువు కావడంతో జడ్జీ 7 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. 2025లో హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్లగా శిక్ష 2 సం.లకు కుదించగా అప్పటి నుంచి కోర్ట్‌కు హాజరు కావడం లేదన్నారు.

# చిన్నారుల ఆహ్లాదం కోసం వసతులు

## శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్



**శ్రీరాంపూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

కార్మిక కుటుంబాలకు చెం దిన చిన్నారుల ఆహ్లాదం కోసం వసతులు కల్పిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరి యా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ఎస్ఆర్‌పీ 3,3ఏ గని వనరుల పెంపుదల ప్రణాళిక కమ్యూనిటీ ఓపెన్ జిమ్‌లో భాగంగా కృష్ణకాలనీలోని శాంతి స్టేడియంలో పిల్లలకు అవసరమైన ఊయల, జారుడు బండ, సీ- సా ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. శాంతి స్టేడియం పరిసర ప్రాం తాల ఉద్యోగుల సౌకర్యం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చిన్నారులు ఆట వస్తువులను వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, డీజీఎం అనిల్‌కుమార్, పర్యావరణ అధికారి హనుమాన్ గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

**లోకేశ్వరం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బామ్ని (కె) గ్రామానికి చెందిన పల్లుల ప్రశాంత్ సోదరుడు పల్లుల శ్రీనివాస్ కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడంతో విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని మనోధైర్యాన్ని నింపారు బిఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, వారి వెంట బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్,మాజీ ఎంపిటిసి దత్తు పటేల్,మాజీ ఏఎంసి డైరెక్టర్ నాలం గంగయ్య, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ వినోద్ నాయకులు సుధాకర్, చింటూ, నరేష్ ఉన్నారు.

# నదిలో ఫొటో దిగుతూ.. యువకుడి గల్లంతు

**జన్నారం, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

బాదంపల్లి గోదావరి రేవులో స్నానానికి దిగిన ఓ యువకుడు గల్లంతయ్యాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోనకల్లో జరిగింది. గ్రామానికి చెందిన గుండా శ్రావణ్ కుమార్ (33) అనే యువకుడు శనివారం బాదంపల్లి గోదావరి రేవులో స్నానానికి దిగాడు. నదిలోకి దిగి తన ఫొటో తీయమని మిత్రుడ్ని అడిగాడు. సదరు వ్యక్తి ఫొటో తీస్తుండగానే నదిలో నీటిప్రవాహం ఎక్కువై శ్రావణకుమార్ గల్లంతయ్యాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది గజ ఈతగాళ్లను రంగంలోకి దించారు.



యువకుడి ఆచూకి కోసం జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.

# పలు రైళ్లకు అదనపు కోచ్‌లు

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పలు రైళ్లకు దక్షిణ మధ్య రైల్వే అదనపు కోచ్‌లను అందుబాటులోకి తీసుకురానుంది. ఆ వివరాలను నాందేడ్ డివిజన్ ప్రజా సంబంధాల అధికారి రాజేష్ షిండే ఓ ప్రకటనలో వెల్లడించారు. ప్రతి రైలుకు అదనంగా నాలుగు కోచ్‌లను శాశ్వతంగా అనుసంధానిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో రైళ్లకు ప్రస్తుతం పదహారు కోచ్‌లు ఉండనున్నాయి. నాందేడ్-మన్మాడ్-నాందేడ్ ప్యాసింజర్ రైలు (నెంబర్లు 57651, 57652), పూర్ణ - ఆదిలాబాద్ రైలు(నెంబరు 57653)కు ఆదివారం నుంచి, ఆదిలాబాద్-పర్లి ప్యాసింజర్(నెంబరు57654)కు, వైజ్నాథ్-అకోలాకు ఈ నెల 10 నుంచి, అకోలా- పూర్ణ(నెంబరు 57 656)కు, పూర్ణ-పర్లి వైజ్నాథ్ - పూర్ణ (రైలు నెంబరు 57657/ 57658) కి ఈ నెల 11 నుంచి అదనపు కోచ్‌లు అందుబాటులోకి రానున్నట్లు ఆయన చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

**నర్సాపూర్ (జి), నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండల కేంద్రం సమీపంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు.. ఆగి ఉన్న ఐచర్ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో భైంసా పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్ మృతి చెందగా.. నర్సాపూర్‌కు చెందిన భూమారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# చోరీకి వచ్చి.. పోలీసులకు చిక్కి


**ముథోల్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**

తాళం వేసిన ఇంట్లో దొంగతనానికి వచ్చిన అయిదుగురు దొంగలు పెట్రోలింగ్ పోలీసులకు దొరికిన సంఘటన ముథోల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున ముథోల్ ఎస్సై గంగాధర్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ప్రయాణ ప్రాంగణంలో ఇద్దరు వ్యక్తులు, ఆటోలో ముగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా ఆటోలో ఉన్న వారి వద్ద కత్తి, ఇనుపరాడ్లు దొరికాయి. వారిని విచారించగా ముథోల్లో తాళం వేసిన ఇళ్లలో దొంగతనం చేయడానికి వచ్చామని చెప్పారు. దొంగతనానికి వచ్చిన కుతిజాబేగం, అర్బజాన్, సోహెల్‌ఖాన్, సిద్దిఖాన్‌లుగా గుర్తించారు. వీరితోపాటు మరో బాలుడిని వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. వారు నిజామాబాద్ పట్టణంలోని కుతిజాబేగం ఇంట్లో ఐదు రోజుల క్రితం కలుసుకున్నారు. తాళం వేసిన ఇళ్లలో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం తాళం వేసిన ఇళ్లలో దొంగతనం చేయడానికి ప్రయాణ ప్రాంగణం వద్ద వేచి చూస్తున్న సమయంలో దొరికిపోయారు. గతంలో వీరు బస్సుల్లో సెల్ ఫోన్‌లు దొంగతనాలకు పాల్పడటంతో పాటు భైంసా, తానూరు మండల కేంద్రంలో ఆరు బయట కట్టేసిన మేకలను ఆటోలో ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## చికిరి చికిరి సాంగ్ ఆల్ టైమ్ రికార్డ్..

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. జాన్వీ కపూర్ కథానాయిక. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా చిత్రబృందం ఈ సినిమాలోని మొదటి పాటను విడుదల చేసింది. 'చికిరి చికిరి' అంటూ సాగే ఈ పాట 24 గంటల్లోనే రికార్డు స్థాయిలో వ్యూస్ సాధించింది. దీంతో పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది.24 గంటల్లోనే 46 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక్కరోజులో ఇన్ని వ్యూస్ సాధించిన తొలిసాంగ్‌గా రికార్డు నెలకొల్పింది. అలాగే కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించింది. గతంలో 24 గంటల్లో 32 మిలియన్ల వ్యూస్ సాధించిన రికార్డులను ఈ పాట బద్దలుకొట్టింది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు.జానీ నృత్య దర్శకత్వంలో రామ్‌చరణ్ , జాన్వీ కపూర్‌లపై చిత్రీకరించిన ఈ పాటలోని స్టెప్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జానపద పాటల్లోని హుషారు, ఆధునిక సంగీతం మేళవింపుతో ఈ పాటని స్వరపరిచారు రెహమాన్. ఇందులో రామ్‌చరణ్ డ్యాన్స్ ఎంతగా ఆకట్టుకుంటుందో, జాన్వీ అందం కూడా అంతే ప్రభావం చూపించింది.



## 'గ్లోబ్ ట్రాటర్' కోసం ఇద్దరు ప్రొడ్యూసర్స్..

మహేష్ బాబు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'గ్లోబ్ ట్రాటర్' సినిమా చుట్టూ క్రేజ్ రోజురోజుకూ పెరుగుతుంది. చిత్ర బృందం తాజాగా ప్రకటించిన ప్రకారం, సినిమా ఫస్ట్ రివీల్ కార్యక్రమం నవంబర్ 15న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనుంది. ఇది భారత్‌లో ఇప్పటి వరకు జరిగిన సినిమాల కోసం నిర్వహించే అతి పెద్ద ఈవెంట్స్‌లో ఒకటి అవుతుందని సమాచారం.సినిమాను ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ప్రధాన పాత్రల్లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా,పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కారెక్టర్ రీవీల్స్ విడుదలయ్యాయి. తాజాగా, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన కుంబ అనే ఫిజికల్ ఛాలెంజ్ అయిన కానీ శక్తివంతమైన విలన్ లుక్ బయటకు వచ్చింది. త్వరలో ప్రియాంక చోప్రా పాత్ర కూడా బయటకు రానుందని తెలుస్తోంది.సినిమా స్టార్ట్ అయ్యి దాదాపు 10 నెలలు గడిచింది. ప్రస్తుతానికి ఈ చిత్రం ₹900 – ₹1,000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతోందని సమాచారం. సీనియర్ ప్రొడ్యూసర్ KL నారాయణ ఈ ప్రాజెక్ట్ ఏకైక నిర్మాత అనుకున్నారు. తాజాగా ఒక కొత్త అప్‌డేట్ వచ్చింది. రాజమౌళి KL నారాయణతో దీర్ఘకాలంగా ఉన్న ఒక వాగ్దానం నెరవేర్చుతూ ఈ సినిమాకు భాగం చేశారు. KL నారాయణ, రాఖీ (2006) వంటి చిత్రాలను నిర్మించగా, ఈ ప్రాజెక్ట్ ద్వారా రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ నిర్మాతగా తిరిగి వస్తున్నారు.తాజాగా, రాజమౌళి కుమారుడు SS కార్తికేయ కూడా అధికారికంగా కోప్రొడ్యూసర్గా ఈ ప్రాజెక్ట్‌లో చేరారు. బాహుబలి సిరీస్‌లో అసోసియేట్, సెకండ్ యూనిట్ డైరెక్టర్‌గా పనిచేసిన కార్తికేయ, RRR కోసం ఆ Oscar ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. ఆయన 'Showing Business' బ్యానర్‌లో Made in India, దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్, ఫహాద్ ఫాసిల్‌తో Oxygen, Don't Trouble the Trouble వంటి ప్రాజెక్ట్స్‌ను ప్రకటించారు. అలాగే ప్రేమలు, దేవర సినిమాలను కూడా డిస్ట్రిబ్యూట్ చేశారు. ఇప్పుడు KL నారాయణ, SS కార్తికేయ 'Sri Durga Arts' , 'Showing Business' బ్యానర్‌ల కింద గ్లోబ్ ట్రాటర్ను సంయుక్తంగా నిర్మించనున్నారు. వారి బడ్జెట్ డిటైల్స్ ఇంకా వెల్లడించలేదు. అయితే, సీనియర్ ప్రొడ్యూసర్ , యువ ప్రొడ్యూసర్ కలయిక సినిమా విజయానికి మరింత బలం కలిగించే అవకాశం ఉంది.

## ఆ నెంబర్ నాది కాదు..

రుక్మిణీ వసంత్".. చిత్ర పరిశ్రమలో ఈ బ్యూటీ ప్రస్తుతం ఫుల్ ఫామ్ లో దూసుకుపోతుంది. 2019లో 'బీర్బల్' అనే కన్నడ చిత్రంతో హీరోయిన్‌గా సినీమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే 2023లో వచ్చిన 'సప్త సాగరాలు దాటి' చిత్రంతో అటు కన్నడతో పాటు తెలుగు లోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తన అందం, అభినయంతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఇక తెలుగులో నిఖిల్ సరసన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రంలో నటించినా ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంది.ఇక "బఘీరా", "భైరతి రంగల్", "ఏస్" చిత్రాల్లో నటించినప్పటికీ, పెద్ద విజయం పొందలేకపోయినా.. ప్రేక్షకుల్లో మాత్రం మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. రీసెంట్ గానే శివ కార్తికేయన్‌తో నటించిన "మదరాసి" సినిమా సెప్టెంబర్ 5న విడుదలైంది. ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయినా కానీ.. బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్లకు పైగానే వసూళ్లు సాధించింది. అలానే రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన "కాంతారా: చాప్టర్ 1" సినిమాలో నటించి మెప్పించింది. భారీ హిట్ కొట్టిన ఈ మూవీలో అమ్మడు నటనకు ఫ్యాన్స్ ఫుల్ ఫిదా అవుతున్నారు.కాగా ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా రుక్మిణి వసంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతుంది. తన పేరు మీద కూడా పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని అందులో పేర్కొన్నారు. 9445893273 నెంబర్ ఉపయోగిస్తూ ఒక వ్యక్తి అచ్చం తన లాగే మాట్లాడుతూ.. ఇతరులను సంప్రదించినట్లు దృష్టికి వచ్చిందన్నారు. ఆ నెంబర్ తనది కాదని తెలియజేస్తున్నానని రాసుకొచ్చారు. సదరు నెంబర్ నుంచి ఎవరికైనా ఫోన్ లేదా మెసేజ్ లు వస్తే అవి పూర్తిగా ఫేక్ అని గుర్తించాలన్నారు. దయచేసి అలాంటి మెసేజ్, ఫోన్ కాల్ కు స్పందించవద్దని తెలియజేశారు. ఇలా ఒకరి పేరును ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడటం సైబర్ నేరం అవుతుందని.. ఇలాంటి మోసపూరిత, తప్పుదారి పట్టించే కార్యకలాపాలలో పాల్గొన్నవారి పట్ల తప్పనిసరిగా చర్యలు తీసుకోబడతాయని వెల్లడించారు. ఎవరికైనా ఫోన్ లేదా మెసేజ్ వస్తే నేరుగా తనని లేదా తన టీంను సంప్రదించాలని తెలిపారు.



## లేడీ ఓరియెంటెడ్ రోల్‌లో రాధిక ఆప్టే..

సంవత్సరానికో సినిమా చేస్తూ ప్రేక్షకులను రాధిక ఆప్టే అలరిస్తోంది. హిట్ ఫ్లాప్ అని ఆలోచించకుండా.. సినిమాలు, వెబ్ సిరీస్‌లతో దూసుకుపోతుంది. గత ఏడాది లేడీ ఓరియెంటెడ్ మూవీ 'సిస్టర్ మిడ్‌నైట్' వచ్చిన తర్వాత ఆమె ప్రస్తుతం వరుస చిత్రాల్లో అవకాశాలు అందిపుచ్చుకుంటుంది. ప్రస్తుతం రాధిక ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సాలీ మొహబ్బత్'..ఇందులో ఆమె పవర్ ఫుల్ రోల్ లో నటిస్తుండగా.. టిస్కా చోప్రా డైరెక్షన్ లో తెరకెక్కుతోంది. ఈచిత్రంతోనే ఆయన దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమాని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శించి ప్రశంసలు అదుకున్నారు. కాగా, జియో స్టూడియోస్ సమర్పణలో స్టేజ్5 ప్రొడక్షన్ బ్యానర్ కింద జ్యోతి దేశ్‌పాండే, మనీష్ మల్హోత్రా, దినేశ్ మల్హోత్రా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ గత ఏడాది ప్రారంభమైనప్పటికీ విడుదలకు ఇంకా నోచుకోలేదు. దీంతో అంతా ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందని అనుకున్నారు.. కానీ, తాజాగా, చిత్రబృందం ఓ బిగ్ అప్డేట్ ఇచ్చింది. 'సాలీ మొహబ్బత్' థియేటర్స్‌లోకి కాకుండా నేరుగా ఓటీటీలోకి రాబోతుందని ప్రకటించారు. త్వరలోనే జీ5లో స్ట్రీమింగ్ కానుందన్నారు. అయితే, రిలీజ్ డేట్ రివీల్ చేయకుండా బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. ఇక, ఈ విషయం తెలుసుకున్న సినీ లవర్స్ నిరాశ చెందుతున్నారు.





## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలి


**బెల్లంపల్లి, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదలాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్ సూచించారు. శనివారం సర్కిల్ పరిధిలో పలు నేరాల్లో నిందితులుగా ఉన్న రౌడీ షీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడైనా నేరాలు జరిగే సమాచారం అందితే పోలీసులకు తెలపాలని సూచించారు. రౌడీషీటర్లుగా రికార్డులో ఉన్న వారు నేర సంఘటనల్లో పాల్గొంటే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కౌన్సిలింగ్‌లో తాళ్ల గురిజాల ఎస్సై రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టేకు దుంగల పట్టివేత

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
నస్పూర్ పట్టణంలో అనుమతిలేని టేకు దుంగలను ఫారెస్ట్ అధికారులు శనివారం పట్టుకున్నారు. ఊరు శ్రీరాంపూర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా టేకు కలపతో ఫర్నిచర్ తయారు చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు దాడులు నిర్వహించి కలపతో పాటు ఫర్నిచర్ యాంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. కలపతో పాటు ఫర్నిచర్ విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని డిప్యూటీ ఎఫ్ఆర్వో అబ్దుల్ అజాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్కాడ్ సెక్షన్ అధికారి రవి, సిబ్బంది పాల్గొన్నారు.



# సాయంత్రం 6 తర్వాత ఇవి అస్సలు తినొద్దు



బాన పొట్ట భయం మిమ్మల్ని వెంటాడుతోందా..నోరు కట్టేసుకున్నా, గంటల తరబడి కసరత్తులు చేసినా పొట్ట కరగడం లేదా? అయితే, దానికి కారణం రాత్రిపూట మీ తిండి అలవాట్లేనని న్యూట్రీషనిస్టులు చెబుతున్నారు. పొట్ట రాకుండా ఉండాలన్నా.. వచ్చిన పొట్టను కరిగించుకోవాలన్నా సాయంత్రం ఆరు దాటాక ఈ ఆరు ఆహార పదార్థాల వైపు చూడొద్దని సూచిస్తున్నారు. తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్, హై ప్రొటీన్ పదార్థాలు, పాల ఉత్పత్తులు, రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు, డీప్ ఫ్రై చేసిన ఆహార పదార్థాలు పగటి పూట తినడం మంచిదని, రాత్రిళ్లు వాటి జోలికి వెళ్లొద్దని సలహా ఇస్తున్నారు. దీనివల్ల మీ పొట్ట ఫ్లాట్ గా మారుతుందని వివరించారు.

**షుగరీ ఫుడ్స్ :** కేకులు, బిస్కెట్లు, చాక్లెట్లలో క్యాలరీలు చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట వీటిని తినడం వల్ల కొవ్వు పేరుకుపోయి పొట్ట వస్తుందని హెచ్చరిస్తున్నారు. అధిక బరువుకూ ఇదే కారణమవుతుందన్నారు.

**హెవీ ప్రొటీన్స్ :** ప్రొటీన్లు ఆరోగ్యకరమనే విషయం అందరికీ తెలిసిందే. కానీ రాత్రిపూట హై ప్రొటీన్ ఉండే మటన్ వంటి ఆహార పదార్థాలను తీసుకుంటే జీర్ణం కావడం కష్టమని నిపుణులు చెప్పారు. దీనివల్ల నిద్రకు దూరమయ్యే పరిస్థితి కూడా ఎదురవుతుందన్నారు. రాత్రిపూట మాంసాహారం తినదల్చుకుంటే చికెన్, గుడ్లు తీసుకోవడం కొంత మేలని వివరించారు.

**కార్బొనేటెడ్ డ్రింక్స్ :** కూల్ డ్రింక్స్, సోడా, బీర్ వంటి కార్బొనేటెడ్ డ్రింక్స్ వల్ల పొట్టలో గ్యాస్ తయారవుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో పొట్ట పెరగడం ఖాయమని చెప్పారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ పానీయాలను దూరం పెట్టడం ఉత్తమమని సూచిస్తున్నారు.

**డెయిరీ ఉత్పత్తులు :** రాత్రి పూట పాలు తాగడం, వెన్న, యోగర్ట్, పాలతో తయారుచేసిన క్రీములను తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధింత సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్ట పెరగడానికి కారణమవుతాయని చెప్పారు. సాయంత్రం ఆరు తర్వాత వీటిని తీసుకోవద్దని సూచిస్తున్నారు.

**రిఫైన్డ్ కార్బొహైడ్రేట్లు :** అన్నం, పాస్తా, బ్రెడ్ వంటి పదార్థాలంటే ఎంతగా ఇష్టం ఉన్నప్పటికీ రాత్రిపూట వాటిని తీసుకోవద్దని నిపుణులు చెప్పారు. ఈ పదార్థాల వల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరిగి పొట్ట వస్తుందని హెచ్చరించారు.

**డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ :** పకోడీలు, కచోరీ, సమోసాలతో పాటు వేపుళ్లకు డిన్నర్ లో చోటివ్వకుండా జాగ్రత్త పడితే మీ పొట్ట ఫ్లాట్ గా ఉంచుకోవచ్చని నిపుణులు తెలిపారు. నూనెలో బాగా వేయించిన పదార్థాలలో క్యాలరీలు చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయని, ఇవి మీ జీర్ణక్రియను మందగించేలా చేస్తాయని వివరించారు. ఫలితంగా పొట్టలో కొవ్వు పేరుకుపోతుందని, తరచూ రాత్రిపూట వీటిని తీసుకుంటే పొట్ట రావడం ఖాయమని హెచ్చరించారు.

## రాజీవ్ రహదారిపై కారు బోల్తా: ఒకరికి గాయాలు

**మంచిర్యాల, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామ శివారులో రాజీవ్ రహదారిపై శనివారం ఒక కారు అదుపుతప్పి బోల్తా పడింది. మంచిర్యాల జిల్లా రామచంద్రాపురంకు చెందిన మహమ్మద్ జావీద్ తన కారులో హైదరాబాదు నుండి మంచిర్యాల వెళ్తుండగా, కొండపాక గ్రామ శివారులోని మెదక్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్దకు రాగానే వేగాన్ని అదుపు చేయలేక రోడ్డు పక్కనున్న దిమ్మలను ఢీకొట్టి కారు బోల్తా పడింది. ఈ ఘటనలో కారులో ఉన్న జావేద్కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొండపాక 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# జిల్లాపై చలి పంజా...



**■ ఏజెన్సీలో పెరిగిన చలి ■ తగ్గుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు ■ ఆదిలాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో నమోదు ■ రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు ■ క్రమంగా తగ్గుతున్న పగటి సమయం ■ మరో మూడు రోజుల పాటు పెరగనున్న చలితీవ్రత.. ■ చలితీవ్రతతో జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు**

**ఆదిలాబాద్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)**
అడవుల జిల్లాను చలి వణికిస్తోంది.. మూడు రోజులుగా వాతావరణంలో చోటుచేసుకున్న అనూహ్య మార్పులతో తీవ్రత ఎక్కువైంది. మూడు, నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తున్నాయి.. శుక్రవారం ఏకంగా అత్యల్పంగా బేలలో అతి తక్కువగా 14.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.. ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన అర్లి(టి) గ్రామంలో కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత ఇది. పెరిగిన చలితో పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జనం ఇళ్లు వదిలి బయటకు రావాలంటేనే జంకుతున్నారు.. సాయంత్రం ఆరు గంటల వరకే గూళ్లకు చేరుతున్నారు. చలితో ఉదయం వేళ వ్యాపారాలు చేసుకునే వారు, ఉద్యోగులు పదరాని పాట్లు పడుతున్నారు. రాత్రి 9 దాటిందంటే ప్రజలు బయటి రావడానికి జంకుతున్నారు.. దీంతో పట్టణంలో ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్లన్నీ నిర్మాణుషంగా మారుతున్నాయి.. అర్ధ రాత్రి 12 నుంచి మంచు కురుస్తుండగా, జిల్లాను మంచు దుప్పటి కమ్మేస్తున్నది.. ఉదయం 7గంటల వరకు సూర్యోదయం కనిపించడం లేదు. కుమరం భీం ఆసిఫాబాద్‌లో చలిపంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండలంలోని గిన్నెధరి గ్రామంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 13.8డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. దీనికి తోడు గ్రామాల్లో పొగమంచు కమ్మేస్తోంది. చలికి ఏజెన్సీ మండలాలు గజగజ వణికిపోతున్నాయి. చిన్నారులు, వృద్ధులు చలి నుంచి రక్షణ పొందేందుకు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి. సాయంత్రం 6దాటితే జనాలు బయటికి వెళ్లనంత చలితీవ్రత పెరిగింది. ముఖ్యంగా అడవులు అధికంగా ఉన్న మండలాలైన తిర్యాణి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, బెజ్జూరు, చింతలమానెపల్లి, పెంచికలపేట, దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), ఆసిఫాబాద్ ప్రాంతాల ప్రజలు చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెటర్లు, జర్కిన్‌లు ధరిస్తున్నారు. గ్రామీణప్రాంతాల్లో ప్రజలు చీకటైతే చాలు ఇళ్ల ముందు నెగళ్లు ఏర్పాటు చేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందోనన్న ఆందోళన జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది. నిజానికి ఆసిఫాబాద్ ప్రాంతంలో చలితీవ్రత ఎక్కువగానే ఉంటుంది. కానీ ఈసారి సీజన్‌లో చలి పంజా విసురుతుండడంతో జిల్లా కేంద్రంతో పాటు కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రం చీకటి పడితే చాలు జనాలు లేక బోసిపోతోంది. ఉదయం 9దాటితే కానీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. తెల్లవారు లేవగానే పొలం పనులకు వెళ్లే రైతులు, పాలు పోసే వ్యాపారులు, పేపర్ బాయ్స్, వాకర్స్ చలిబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చలితీవ్రత ఒక్కసారిగా పెరగడంతో వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు రక్షణలేకుండా చలిలో బయటకు వెళ్లితే శ్వాసకోస సంబంధిత ఇబ్బందులుతలెత్తే ప్రమాదం ఉందన్నారు.

**బేలలో 14.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు..**
జిల్లాలో పగలంతా వేడిమి ఉంటున్నా సాయంత్రం 6అయిందంటే చాలు చలి మొదలవుతోంది. ఆదిలాబాద్ జిల్లా బేలలో శుక్రవారం అతి తక్కువగా 14.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా వణికిస్తున్నది. రాత్రిపూట ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. వాతావరణ శాఖ ప్రజలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గుండె శ్వాస సంబంధ సమస్యలతో బాధ పడేవారు రాత్రివేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని తెలిపింది. వర్షాలు దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో చలి పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రోజుల్లో పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు, పొగమంచు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.





# ఉట్నూర్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు




**ఉట్నూర్, నవంబర్ 8 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పంపిణి చేసారు. అనంతరం స్థానిక కుమ్రం భీం కాంప్లెక్స్‌లో ఉన్న వికాసం వికలాంగుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసారు. విద్యార్థులకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న ముఖ్యమంత్రికి భగవంతుడు గట్టి బలం, సంకల్పం అందించాలని వేడుకొన్నారు. ఈ రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి ఇవ్వాలని ఆకాంక్షించారు. తెలంగాణను సీఎం అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగంపెల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, ఎస్సీ సెల్ లాజర్, సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ కరీం సీనియర్ నాయకులు సయ్యద్ నిసార్, అజిమొద్దీన్, సిద్ధం రాజేశ్వర్, యూత్ కాం గ్రెస్ నాయకులు పరమేశ్వర్, రాజ్ కుమార్, మహిళా నాయకులు, భాగ్యలక్ష్మి, సులోచన, రాధ బాయ్, కళావతి తదితరులు పాల్గొన్నారు.











